# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు PAGES : 12




మహబూబాబాద్ కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులను అందజేస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్

## మోదీవి మోసపూరిత వాగ్దానాలు

గిరిజనుల ఓట్ల కోసం నాటకాలు

- చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా ఇవ్వాలి
- 10 ఏండ్లు మా బిడ్డలను మోసం చేశారు..
- ప్రధానమంత్రిపై రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్ ఫైర్
- కేంద్రం కుట్రలను తెలంగాణ మేధావులు తిప్పికొట్టాలి..
- బీసీబంధు పథకం దేశంలో ఎక్కడా లేదు..
- కొత్తగూడ, గంగారం బీసీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనానికి శంకుస్థాపన
- గాంధీ మహాత్ముడికి నివాళులర్పించిన మంత్రి

7లో

10 ఏండ్ల క్రితమే విభజన హామీలో ఉన్న గిరిజన యూనివర్సిటీని తొక్కిపట్టి గిరిజన బిడ్డలకు తీరని అన్యాయం చేసి, ఇప్పుడు గిరిజనుల ఓట్ల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోసపూరిత ప్రకటనలతో నాటకాలాడుతున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, బంజారా భవన్‌కు శంకుస్థాపన చేశారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జింక విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొత్తగూడ, గంగారం మండలాల బీసీ లబ్ధిదారులు 33 మందికి చెక్కులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. 2014 విభజన హామీ చట్టం ప్రకారం అప్పుడే గిరిజన యూనివర్సిటీ ఇచ్చి ఉంటే మా బిడ్డలు బాగుపడేవారు కాదా అని మంత్రి ప్రధాని మోదీని నిలదీశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయహోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గాంధీజీ గొప్ప దార్శనికుడని, స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసామార్గాన్ని ఎంచుకుని ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.

*- మహబూబాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)*



మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కుట్టు శిక్షణలో రాణించాలి

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

- ఇది తొలి అడుగు మాత్రమే
- ట్రైనింగ్ శిబిరాలు కొనసాగుతూనే ఉంటాయి
- నారీ శక్తిని ప్రపంచానికి చాటాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- 3వేల మందికి కుట్టు మిషన్‌లో శిక్షణ
- ఉచితంగా కుట్టు మిషన్ల అందజేత
- హాజరైన కలెక్టర్ భవేశ్‌మిశ్రా

8

జిల్లాలోని ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్య గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని మిలీనియం కాలనీలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వ ర్యంలో 3వేల మందికి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం జరుగగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించి 3వేల మందికి కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి మరో నలుగురికి ఉపాధి చూపించేలా ఉండాలనే ఉద్దేశంతో కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఎంబ్రాయిడరీ, బొటిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా రాణించాలని కోరారు. చేర్యాల, నిర్మల్, పోచంపల్లి వస్త్ర తయారీకి ప్రత్యేకత ఉన్నట్లు జయశంకర్ జిల్లాకు అలాంటి ప్రత్యేక స్థానం తీసుకురావాలన్నారు. తెలంగాణ వంటలకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందని, దాన్ని సైతం పరిశ్రమగా మల్చుకోవచ్చన్నారు. ఇక్కడ రైస్‌మిల్ పెట్టించి మహిళా సంఘాలే ధర నిర్ణయించేలా చేస్తామన్నారు. డెయిరీ పరిశ్రమను సైతం నెలకొల్పి అందులోనూ రాణించవచ్చని ఎమ్మెల్యే గండ్ర తెలిపారు.

*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)*

## జాతిపితకు ఘన నివాళి

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా జయంతి వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- సీఆర్పీఎఫ్ పోలీసుల స్వచ్ఛ భారత్

- లోపలి పేజీల్లో

కాటారంలో గాంధీ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి






బీఆర్ఎస్‌లో చేరిన సీతక్క ముఖ్య అనుచరులతో జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, అజ్మీరా ధరమ్‌సింగ్

- కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు
- సీతక్క రాజకీయ డ్రామాలను ప్రజలు గుర్తించాలి
- రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి
- హాజరైన ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, మాజీ మంత్రి చందూలాల్ తనయుడు ధరమ్‌సింగ్

8లో

## అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..

గులాబీ పార్టీలో చేరిన సీతక్క ముఖ్య అనుచరులు